# త్యాగం

బి. షహనాజ్

సాయంత్రం వేళ....

చల్లనిగాలి వీస్తోంది. వాతావరణం చల్లగా హాయిగా వుంది. ఆఫీసులలో కర్మాగారాలలో పనిచేసే వారందరూ ఇళ్ళపై పు ముఖంపట్టారు.

నేను కూడ నా వాహనాన్ని నేరుగా ఇంటికి పోనిచ్చాను. దానిని ఓ మూలగా ఆపి, దిగి ఇంట్లో అడుగుపెట్టాను. డ్రాయింగ్ రూంలో ఉన్న సోఫాలో సుజాత తీరికగా కూర్చుని వుంది. ఆమె చేతిలో ఆల్బం వుంది.

"ఏమిటీ సుజీ, చేస్తున్నావ్" అని నేను వెళ్ళి ఆమె ప్రక్కన కూర్చున్నాను.

"మొన్న మనం తీయించుకున్న ఫోటోలు ఇందులో అతికిస్తున్నానండీ" అంది.

"ముందు నాకు వేడి వేడి టీ పట్రా" అన్నాను సోఫాలో జారగిలబడి.

ఆల్బంను పక్కనపెట్టి సుజాత లోపల కెళ్ళింది, నేను ఆల్బంను చేతిలోకి తీసుకొని పేజీలు తిరగవేయసాగాను తక్కున నా దృషి ఓ ఫొటోమీద నిలిచిపోయింది.

అది ఓ గ్రూప్ ఫోటో.

"నేను హైదరాబాదు బ్రాంచిలో పని చేస్తున్నప్పుడు, నాకు ఆఫీసరుగా ప్రమోషనువచ్చి, అనంతపురంకు ట్రాన్స్‌ఫర్ అయినపుడు, మా స్టాఫంతా కలిపి తీయించుకొన్న ఫొటో అది ముందు వరుసలో నా పక్కన కూర్చున్న జానకి మీద నిలిచింది నా చూపు.

తదేకంగా ఆ ఫొటోను చూడసాగాను.

నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"జానకీ.... ఎలా వున్నావు?" బాధగా మూలిగింది మనసు.

"ఏమిటండి అలా అయిపోయారు. తల నొప్పిగా వుందా?" టీ కప్పు పట్టుకొని వచ్చిన సుజాత అడిగింది ఆదుర్దాగా.

"సుజాతా! నా పక్కనొచ్చి కూర్చో" అన్నాను కప్పు అందుకుంటూ.

సుజాత వచ్చి నా పక్కన కూర్చుంది.

"నీకు జానకి గురించి చెప్పలేదు కదూ"

"టీ చల్లారిపోతుంది. ముందు అది త్రాగండి" అని గుర్తు చేసింది సుజాత.

నేను మాట్లాడలేదు. పొగలు కక్కుతున్న కప్పును తదేకంగా చూస్తూండిపోయాను. నా కళ్ళముందు జానకి రూపం కదిలింది.

బి.కాం పాసయిన రెండు సంవత్సరాలకు ఎన్నో అష్టకష్టాలు పడ్డ తర్వాత బ్యాంకులో ఉద్యోగం వచ్చింది. అప్పాయింటుమెంటార్డర్ చేతపట్టుకొని తడబడుఅడుగులతో మేనేజరును కలుసుకొన్నాను. మేనేజరు ఒకట్రెండు మాటలు మాట్లాడి మెసంజరును పిలిచి, "హెడ్‌క్లర్క్ మిసెస్ జానకీదేవిని పిలుచుకురా" అన్నారు.

కొద్దిసేపు గడచిన పిమ్మట వచ్చిన యువతిని చూసి ఆశ్చర్యపోయాను.

మేనేజరు హెడ్‌క్లర్క్ మిసెస్ జానకీదేవిని పిలుచుకురమ్మంటే, ఏ నలభయి యేళ్ళు దాటిన, దళసరి కళ్ళదాలు పెట్టుకొని ఓ ప్రౌఢ వస్తుందనుకొన్నాను కాని, నా అంచనా తారుమారయింది. పాలగాలి బొమ్మలా, తెల్లగా, అందంగా వుందామె. అందంతో పాటు మొహంలో నిర్మలత్వం. మెడలో నున్న మంగళసూత్రం, ఏదో హుందాతనాన్ని ఇస్తున్నాయి. లేతాకు పచ్చచీర, రవికా ధరించింది. ఒక చేతికి రిస్టు వాచీ ఒక చేతికి లావుపాటి గాజు వేసుకొంది. క్షణం కన్ను తిప్పుకోలేకపోయాను.

మేనేజరుగారు నన్నామెతో పరిచయం చేయటం, నాకు ఏ పని చేయవలసివున్నదో చెప్పటం యాంత్రికంగా జరిగిపోయింది

"మిస్టర్ శ్రీనివాస్, ఆమెతో వెళ్ళండి మీ సీటు చూపిస్తారు" అని మేనేజరు అనడంతో, అతనికి ఓ నమస్కారం పెట్టి ఆమెతో పాటు నడిచాను.

ఆమె తన సీటు దగరకి నన్ను తీసు కెళ్ళి, తక్కిన స్టాఫ్‌తో పరిచయం చేసింది. తన తియ్యటి, మృదువయిన స్వరంతో పనిగురించి వివరించింది. ఆమె చెప్పింది శ్రద్ధగా విని చేయసాగాను.

రోజులు గడుస్తున్నకొద్దీ బెరుకుపోయింది.

ఆమె అంటే తెలియని అభిమానం, గౌరవం ఏర్పడింది. కృత్రిమత్వం లేక నిర్మలంగా సరళంగా వుండే ఆమె అంటే అందరికి అభిమానమే.


ఆమె కూడ నాతో చాల స్నేహంగా మెలగసాగింది. తను ఇంటినుంచి తెచ్చుకొన్న టిఫిను నాకు పెట్టేది. ఆఫీసులో ఎన్నో విషయాలు చర్చించుకొనేవాళ్ళం. కానీ ఒకరినొకరి పర్సనల్ విషయాలు మాట్లాడుకొనే వాళ్ళం కాము. ఆమె భర్త ఎవరో, ఏం చేస్తున్నాడో తెలుసుకొన సాహసించలేకపోయాను.

ఎంత నిష్కల్మషమైనదీ బంధం. ఎంత పవిత్రమైనదీ స్నేహం!

ఆ రోజు—

శాంతినగర్‌లో ఉన్న స్నేహితుడి ఇంట్లో పార్టీకెళ్ళి వస్తున్నాను.

**ఆమె కూడా నాతో చాలా స్నేహంగా మెలగసాగింది. తను ఇంటినుంచి తెచ్చుకున్న టిఫిను నాకు పెట్టేది. ఆఫీసులో ఎన్నో విషయాలు చర్చించుకునేవారం. కానీ ఒకరితోమరొకరిపర్సనల్ విషయాలుమాట్లాడుకునేవారం కాము. ఆమెభర్త ఎవరో, ఏం చేస్తున్నాడో తెలుసుకోలేదు**



ఇంతలో వెనుకనుంచి "శ్రీనివాస్‌గారూ" న్న తియ్యటికంఠం వినబడింది.

వెనక్కి తిరిగి చూశాను.

ఓ ఇంటిగేటు వద్ద నిలబడి వుంది జానకి. "ఏమిటిలా వచ్చారు" అన్నది నవ్వుతూ.

"స్నేహితుని ఇంట్లో పార్టీకెళ్ళివస్తున్నాను"

"మా ఇంట్లో కాఫీ తాగిపోదురుగాని రండి" అంటూ లోపలకు దారితీసింది.

అందమయిన చిన్న ఇల్లు అది. నీటుగా సర్దివుంది. ఏ అలికిడీ లేదు. యిల్లంతా నిశ్శబ్దంగా వుంది.

ఆమె భర్తా పిల్లలు ఇంకా ఇంటికి రాలేదు కాబోలు. ఆదివారం కాబట్టి ఏ సినిమాకయినా వెళ్ళారేమో. నేను ఓ సోఫాలో కూర్చున్నాను. ఆమె ఓ కుర్చీ లాక్కుని నా ఎదురుగా కూర్చుంది.

ఏం మాట్లాడాలో తోచలేదు.

ఇంట్లో ఎవరూ లేనట్టున్నారే. మీవారు, పిల్లలు, బయటకెళ్లారా" అడిగాను.

ఆమె ఒక్కసారిగ వులిక్కిపడింది.

తల వంచుకుని తన చేతి వేళ్ళ గోళ్ళను చూసుకుంటూ "నాకు పిల్లలు లేరండి. మా వారు క్లబ్బు కెళ్ళారు" అంది నిర్లిప్తంగా.

ఈ సారి వులిక్కిపడటం నా వంతయింది. పశ్చాత్తాపభావం కదిలింది నా ముఖంలో.

"సారీ. సో.... సారి తెలియక అడిగినందుకు క్షమించండి" అని నొచ్చుకున్నాను.

ఇంతలో ఓ యాభయి ఏళ్ళు దాటిన ముసలావిడ లోపలనుంచి సణుక్కుంటూవచ్చింది.

"అయ్యో రాత! పిల్లా పీచా.... పెళ్ళయి పదేళ్ళు గడిచినా ఒక్క నలుసైనా పుట్టలేదు. అంతా వాడి ఖర్మ. వద్దురా అన్నాను. ఆ గొడ్రాళ్ళ సంబంధం చెప్పినా వినక కట్టుకున్నాడు. ఇపుడు అనుభవిస్తున్నాడు" ఇంకా ఏదో గొణుక్కుంటూ బయటకు వెళ్ళిపోయింది.

ఆమె ముఖం మలినమయింది.

"ఆవిడ మా అత్తగారు వుండండి కాఫీ తెస్తాను." హృదయంలో బయలుదేరిన తుఫానుతాకిడి ఛాయలు ముఖంపై కన్పించ రాదని చిరునవ్వు నవ్వుతూ ఆమెలేవబోయింది.

"వద్దండీ ప్లీజ్ ఇప్పుడే తాగి వచ్చాను. మరోసారి తీరికగా వస్తాను. అర్జెంటు పనిమీద వెళ్తున్నాను." అని గబగబా బయటికినడిచాను.

మర్నాడు, బ్యాంకిలో ఒకరినొకరం ఎదురుపడినా ముందురోజు జరిగిన సంఘటన ఏమీ ఎరగనట్టు వ్యవహరించాము. లంచ్ సమయంలో ఆమె కొన్ని విషయాలు చెప్పింది.

చిన్నతనంలోనే తల్లి తండ్రులు పోయా రట. బామ్మ దగ్గర పెరిగిందట. డిగ్రీ తీసు కున్న తరువాత బ్యాంకిలో చేరిందట. బామ్మ బలవంతంమీద దూరపు చుట్టమయిన శేషగిరిని పెండ్లాడిందట. వివాహం జరిగిన ఏడాదిలోగ బామ్మ కన్ను మూసిందట. ఆమెకు భర్త తప్ప ఈ ప్రపంచంలోనా అనేవాళ్లు లేరట.

నా మనసు జాలితో నిండిపోయింది.

"మీ ఆయన మిమ్మల్ని బాగా చూస్తారను కొంటాను"

నాకెందుకో ఆ అనుమానం వేసింది.

"బాగా చూస్తారు" అన్నది తలొంచుకొని ఆ మాటల్లో నిజాయితీ కనిపించలేదు.

"స్నేహితుడిగా, సోదరుడిగా నా అండ మీకు ఎపుడూ వుంటుంది. మీరంటే నా కెప్పుడు గౌరవమే. మీకు నా నుంచి ఎలాంటి సహాయము కావాలన్న నిరభ్యంతరముగా అడగండి" అన్నాను.

"థ్యాంక్స్ శ్రీనివాస్. మీరు నా ముఖ్య స్నేహితులు అని నా అభిప్రాయం"

అన్నది రుద్ధ కంఠంతో.

మా స్నేహం దినదినాభివృద్ధి చెందింది.

ఓ పదిహేను రోజులు శలవు పెట్టి మావూరు వెళ్లాను. అమ్మ పెండ్లి చూపులంటూ మరో వూరు తీసుకెళ్ళింది. సుజాత మొదటి చూపు లోనే నచ్చింది. కాని పెళ్ళికూతురు వారు కొన్ని కారణాల వలన ఓ ఏడాదితర్వాత పెళ్ళి చేస్తా మన్నారు.

మేము "సరేనని" చెప్పి వచ్చేశాము. నా శలవులు అయిపోయినకారణంగా హైదరాబాదు చేరుకొన్నాను.

ఈ శుభవార్త ఎపుడెపుడు జానకిని చెబు దామా అని వుంది చాల ఉత్సాహంతో బ్యాంకిలో అడుగు పెట్టాను.

కాని నా ఆశ నిరాశే అయింది.

ఆ రోజు జానకి రాలేదు. మరునటి రోజు కూడా రాలేదు. చాలా నిరుత్సాహం కలిగింది.

ఉండబట్టలేక ఆ సాయంత్రం ఆమెయింటికి నడిచాను. ఎప్పటిలా జానకి నాకు నవ్వుతూ ఎదురు రాలేదు.

ఒక్కర్తే కూర్చుని వుంది.

కళ్ళల్లో వ్యధ కన్పిస్తోంది.

జుట్టు చిందర వందరగా వుంది.

"ఒంటో బావుందా జానకిగారు" అడిగాను.

"బావుంది వాసు. ఏమిటి విశేషాలు" అడి గింది.

అతి ప్రయత్నం మీద విషాదఛాయలు ముఖంపై కనిపించరాదని నవ్వుతూ.

అది ఆమెకు అలవాటు. తర్వాత నాతో మాట్లాడింది. కాని ఆమె అలా, ఎందుకు వుంది ?నాకర్థం కాలేదు. యిక భరించలేక పోయాను కుర్చీ జరిపి లేచాను.

"ఎందుకలా వున్నారు" మీలో మీరే ఏదో బాధపడుతున్నారు"

ఆమె దగ్గరకు వెళ్ళి అడిగాను.

ఆమె తన రెండు అరచేతులలో ముఖం దాచుకొని ఏడ్వ సాగింది.

నేను అయోమయంగా చూచాను.

"అంతా అయిపోయింది వాసు. నాకున్న ఒక తోడుగూడ లేకుండా పోయింది. నేను వారి నుంచి ఏమి కోరలేదు. కొంచెం ప్రేమ, అభిమానం. అంతే. కాని వారు నన్ను అన్యా యం చేశారు. నాకు ద్రోహం తలబెట్టారు.



ఏరి ?

సమితి ప్రెసిడెంట్ అచయ్యకి సమితీ స్కూలు ఎలా పని చేస్తోందో చూడాలనిపిం చింది చెప్పా పెట్టకుండా తణిఖీకి వెళ్ళాడు

ఆ స్కూల్లో టీచరుతప్ప పిల్లలు కనబడ లేదు. 'పిల్లలేరీ' అసలీబడిలో పిల్లలు ఎంత మంది వున్నారు?" ఆశ్చర్యంగా అడిగాడు అచయ్య

"రెండు వందల మంది వున్నారండి" వినయంగా చెప్పారు మేస్టారు

"మరి ఒక్కడూ కనిపించదేమయ్యా?"

"వచ్చారు సార్ వచ్చి చేపలు పట్టడాని కెళ్ళారు" అన్నాడు టీచరీ

-ఎమ్ ప్రవీణ (అనంతపురం)

నాకు పిల్లలు కలుగలేదనే వంకతో, మొన్న ఆయన ఎవరో అమ్మాయిని, రెండవ పెళ్ళి చేసుకొన్నారు" ఒక్కొక్క మాట కూడ బలుక్కుని అన్నది.

నా మనసంతా వికలమయింది. ఓ మైగాడ్ జానకి భర్త ఎంత పనిచేశాడు. మానవత్వ మున్న మనిషి. ఆ పని చేయగలడా ?

"నాకు ఇంటా, బయటా ఆత్మీయులు లేరు. మీరేనా స్నేహితులు మీకంటె అయినవారు, ఆప్తులు నాకెవరూ లేరు, మీరే నాకు పరిష్కా రం చూపండి. నేనిది భరించ లేకుండా వున్నాను." అంది కళ్లు ఒత్తుకుని.

"మీరు అతనిపై కేసు పెట్టండి. మీ అను మతి లేకుండా అతను మరో పెళ్ళి చేసు కొన్నాడని" అన్నాను కోపంగా పిడికిళ్ళు బిగిస్తూ నాకు చాలా కోపంగావుంది జానకి భర్త ఎదురుపడితే షూట్ చెయ్యాలనిపిస్తుంది.


జానకి దీర్ఘాలోచనలో పడిపోయింది


"మీరుచదువుకొన్నవారు. ఆస్తి, హోదాలు కలిగినవారు. అలా నిరాశ పడకండి...." ఇంకా ఏదో చెప్పబోయాను.

ఆమె పెదిమల మీద శుష్కహాసం కది లింది.

"నేను ఆయనమీద కేసు పెడితే నాకు ఒరిగేదేమిటి ఉన్న ఒక్క తోడు కూడా పోగొట్టు కోవడం తప్ప. నా రాత ఇలా వ్రాసి వుందని సరిపెట్టుకోవాలి. ఆయనకు నేనంటే ప్రేమ, అభిమానం వుండేయిలా చేసే వారా ? యిపుడు నా భర్త నా వారు కాదనిపిస్తుంది. ఈ

అపార్థం — -రామకృష్ణ





### కెపాసిటీ

రైలు ఓ స్టేషనులో ఆగింది.

ప్లెట్‌ఫారమ్‌మీద వున్న అతను "ఇది ఏ స్టేషనండీ?" అని అడిగాడు కిటికీ దగ్గరున్న కృష్ణని

"కెపాసిటీ" అన్నాడు కృష్ణ

ఓ అరగంట పోయాక రైలు మరో స్టేషనులో ఆగింది ప్లెట్‌ఫారమ్‌మీద అతను మళ్ళీ స్టేషనేమిటి అని అడిగాడు

కృష్ణ "కెపాసిటీ" అన్నాడు ఆశ్చర్యంగా దిగి తొంగి చూసిన ప్లెట్‌ఫారమ్ అతనికి వాటర్ టాంక్ మీద అక్షరాలు కనపడ్డాయి.

—ఎమ్ మలదుల (వెల్లూరు)

యిల్లు పరాయి యిల్లులా కనబడుతుంది. ఎక్కడికయినా దూరంగా వెళ్ళి, ఒంటరిగా జీవించాలని వుంది" ఆమె కళ్లు నీటితో నిండాయి.

"వద్దు జానకిగారు, అలా చేయకండి. ఒంటరి తనమనేది విషం లాంటిది. అది మనిషిని చంపుతుంది. మీరు కాస్త ధైర్యంగా వుండాలి సహనంతో ప్రవర్తించాలి. నేను యింతకు ముందే చెప్పాను. నా అండ మీకు ఎప్పుడూ వుంటుందని."

ఆ తరువాత యిద్దరూ ఎన్నో విషయములు మాట్లాడుకొన్నారు. నాకు యింకో విషయం తెలిసింది. ఆమె అత్తగారు కూడా కొత్త కోడలు పంచన చేరిందట ప్రస్తుతం ఆ యింట్లో జానకి ఒంటరిగా వుంటోంది.

నేను భారంగా అడుగులు వేసుకొంటూ నాగది చేరాను ఆ రాత్రి సరిగ్గా నిద్రించ లేక పోయాను. ఎంత వద్దనుకున్నా మాటి మాటికి జానకి మొహం గుర్తుకు వస్తుంది. దేవుడిమీద చాల కోపం వచ్చింది. అతడు అందరికి ఏదో ఒకటి లోపం చేస్తాడు.

జానక్కి అందం వుంది.

ఉద్యోగం వుంది.

డబ్బు వుంది.

కానీ భర్త ప్రేమ, సంతానం లేదు.

తల్లి తండ్రులు చిన్న తనంలోనేపోయారు.

కొంతమంది జీవితాలే అంత.

అడుగడుగునా ముళ్ళ బాటలు ఆగు పడతాయి, యిలా నేను ఎంతసేపు ఆలోచించుకుంటూ పడుకున్నానో నాకే తెలియదు.

కాలం భారంగా దొర్లింది.

జానకి భర్త తన క్రొత్త భార్యతో సనత్ నగర్‌లో వేరే కాపురంపెట్టాడు. ఆమె భర్తకు డబ్బు అవసరము వస్తే తప్ప ఆమె మొహం చూపే వాడు కాదు.

నెలాఖరులో ఆమె దగ్గరకు చేరి, కొన్ని రోజులు ఆమెతో గడపి, ఆమెజీతం అందుకోగానే "నీకెందుకే యింత డబ్బు. నీవు ఒంటరి దానవు. నీకేం ఖర్చులు వుంటాయి. నేను నా భార్యని, తల్లిని పోషించాలి. రేపో, మాపో పిల్లలుకూడా పుట్టబోతున్నారు." అని జీతంలో సగం కంటె ఎక్కువ పట్టుకెళ్ళేవాడు.

యిదంతా జానకి నా దగ్గర ఏడుస్తూచెప్పేది

నేను అపుడెపుడో మా స్వంత వూరికి ట్రాన్స్‌ఫరు కోసం, అప్లయిచేసాను. అనుకోకుండ ఓ రోజు మా వూరికి నాకు ట్రాన్స్‌ఫరు చేసినట్టు ఆర్డర్లు వచ్చాయి.

ఆఫీసరుగా ప్రమోషనుకూడ వచ్చింది. ఓవైపు ఆనందము, జానకిని వదిలి దూరంగా వెళ్ళటం చాల బాధగవుంది. కాని మావూరు వెళ్ళక తప్పలేదు. నేను వెళ్ళేరోజు ఎంత వద్దన్నా వినకుండా స్టేషనుకు వచ్చింది నన్ను సెండాఫ్ యివ్వడానికి.

నేను రైలు ఎక్కి కూర్చుంటే, ఆమెదిగలుగా చూసిన చూపులు యిప్పటికీమరువలేను.

దాదాపు నాలుగు నెలల తర్వాత సుజాతతో నా పెళ్ళి జరిగింది. శుభలేఖ పంపాను. గ్రీటింగ్స్ పంపింది అంతే.

కాలచక్రం ఎవరికోసమూ ఆగదు.

రోజులు వారాలుగా వారాలు నెలలుగా,, నెలలు సంవత్సరాలుగా మారిపోతున్నాయి.

సుజాతతో నా సంసారం హాయిగా ఆనందంగా సాగిపోతోంది. యిపుడు ముగ్గురుపిల్లల తండ్రినయ్యాను, యిన్ని సంవత్సరాలు గడిచినా తను జానకిని మరచిపోలేదు. ఓ సారి హైదరాబాదు వెళ్ళినపుడు, జానకి భర్తతో వేగలేక విశాఖపట్టణం ట్రాన్స్‌ఫరు చేయించుకొని వెళ్ళిందని తెలిసింది.

"యిదీ సుజాతా మా జానకి కథ"

మౌనంగా కన్నీరు కారుస్తున్న భర్తను ఎలా ఓదార్చాలో తెలీక మౌనంగ వుండిపోయింది సుజాత.

* * *

పది పదిహేను రోజులు గడిచాయి.






స్థాపితం: 1957 ఫోన్ నెం: 846158

మీరు మీ ఇంటియందుండే తపాల పాఠముల ద్వారా చిత్రకళ నేర్చుకొని రెండు సంవత్సరములలో ఉత్తమ చిత్రకారులు కావచ్చును.

యావద్భారత దేశమునుండియు, విదేశముల నుండియు అనేకమంది మన విద్యాలయములో విద్యార్థులుగా చేరి ఉత్సాహముతో శిక్షణ పొందుచున్నారు

మీరు కూడా ఈ సులభ పద్ధతులతో చిత్రకళ నభ్యసించుటకు సమ్మతించుచున్నారా? వివరముల కొరకు తొమ్మిది పది పైసల స్టాంపులను పంపండి.

SANTHANU's CHITIRA VIDYALAYAM (A)
C/o CHITIRAKULLAN 179, Singanna Chetty Street,
Chintadripet. Madras 600 002

హైదరాబాదులో జరుగబోతున్న మా యూనియన్ మీటింగుకుహాజరుకావలసినదిగాసర్క్యులరు వచ్చింది. నేను హైదరాబాదు బయలుదేరాను.

మీటింగు హడావిడి తగ్గిన తర్వాత జానకి కొరకు వాకబు చేశాను. జానకి యిక్కడే పని చేస్తుందని, మొన్న ఆమె భర్త ఏదో ఆక్సిడెంటులోపోయాడని తెలిసింది. ఆమెనుచూడాలనే ఆరాటం ఎక్కువయింది.

రిక్షాఎక్కి కాంతినగర్ లోనున్న ఆమె యింటికి బయలుదేరాను.

తలుపులు వేసివుండడంతో గోడకున్న కాలింగ్ బెల్ మ్రోగించాను. తలుపులు తెరుచుకున్నాయి. ఎదురుగా ఓపదహారేళ్ళ అమ్మాయి కన్పించింది.

"ఎవరు కావాలండీ" అనడిగింది ఆ అమ్మాయి.

"జానకిదేవిగారున్నారమ్మా"

"వున్నారండీ, అమ్మను పిలుస్తాను. మీరు లోపలకువచ్చి కూర్చోండి" అంది ఎంతో వినయంగా.

ఆమె మాటలకు నేను త్రుళ్ళిపడ్డాను, అమ్మ.... అంటే....

"అమ్మా నీకోసం ఎవరో వచ్చారు" అని లోపలకి కేకేసింది. కొద్దిసేపు గడచిన తర్వాత "ఎవరూ" అంటూ కర్టెను తొలగించుకొని వచ్చింది జానకి.

నాకళ్ళు క్షణంసేపు ఆమె ముఖంమీద పరిశీలనగా నిలిచిపోయాయి.

తెల్లటి చీర, తెల్లజాకెట్టు, చేతులకి చెరొక రెండు బంగారు గాజులూ తప్ప యింకే అలంకరణాలేదు. అయినా ఎంతో కళగా వుంది ఆమె ముఖం.

"జానకి" నా పెదవులు అస్పష్టంగా పలికాయి. క్షణంసేపు యిద్దరము ఒకరి నొకరం చూసుకున్నాం. నాకళ్ళలో నీరుగిర్రునతిరిగింది.

నాకంటే మొదట తేరుకున్నది జానకి.

"ఓ నువ్వా.... వాసు. యిపుడు గుర్తుకు వచ్చావా నేను. రా. రా. అలా కూర్చో" అంది.

ఓసోఫాలో కూర్చున్నాను. ఏం మాట్లాడాలో నాకు తోచలేదు. ఆమె ఓ కుర్చీ లో కూర్చుంది. ఓఐదునిమిషాలు గడచిపోయాయి.

"పిల్లలెంతమంది వాసు నీకు."

చెప్పాను.

"అమ్మాయికమలా కాఫీటిఫినుపట్రామ్మా" అని లోపలకేకేసింది.

"ఎలా వుంది జీవితం" అడిగాను.

"బ్రహ్మాండంగావుంది శ్రీనివాస్. అసలు నాకు తీరికలేదంటే నమ్ము. పెద్దబ్బాయి మెడిసిన్ లో చేరాడు. అమ్మాయిలిద్దరు యింటరులో వున్నారు. ఆయనేమో ఈ బాధ్యత నాకు అప్పగించి వెళ్ళిపోయారు. ఈ పిల్లలు 'అమ్మ అమ్మ' అంటూ నన్ను క్షణం విడిచివుండలేరు. అఫ్‌కోర్స్. వీరు నాకన్న పిల్లలుకారనుకో. నా భర్త పిల్లలు. నాపిల్లలుకారాచెప్పు"

"జానకి, ఆమె.... అంటే.... ఈ పిల్లల తల్లి ఏమైంది."

తడారిపోతున్న పెదవులను నాలుకతో తడుపుకుంటూ అడిగాను.



గొడవలు

"మనం చవటలతో ఎప్పుడూ గొడవలు పెట్టుకోకూడదు తెల్సా!" అన్నాడు సూరి, హరితో

"అందుకేగా నీతో ఎప్పుడూ గొడవ పెట్టుకోను....' అన్నాడు హరి

—ఎ. సత్యప్రసాద్ (బండారులంక)

"దూరదేశంలో క్రొత్త సంసారం. క్రొత్త జీవితం సాగిస్తుంది ఆయన పోయిన కొద్ది రోజులకే ఆమె. 'ఈ పిలలను నేను పెంచలేను బాబు నానిండు జీవితం ముందు వుంది. నేను అనుభవించాల్సినవి చాల ఉన్నాయి. మొగుడుపోతే, మూలకూర్చోవలసిన రోజులు పోయాయి.' అంటూ పిలలను వదిలేసి తన పాత స్నేహితుడయిన ఓ కుర్ర డాక్టరుతో రిజిస్టర్ మ్యారేజ్ చేసుకొని దుబాయ్ వెళ్ళిపోయింది. అందుకే ఈ బాధ్యత నేను తీసుకొన్నాను. నేను చేసిన పని తప్పంటావా ?"

నేను ఆమె వ్యక్తిత్వానికి అంజలిఘటించాను

ఇంతలో, యిందాక నాకు కన్పించిన అమ్మాయి కాఫీ, టిఫిను పట్టుకొచ్చింది.

"ఎవరమ్మా ఈయన" అడిగిందా అమ్మాయి.

"మీ మామయ్య తల్లి. నేను అపుడపుడు చెబుతుండేదాన్ని. శ్రీనివాసు అని నాకో తమ్ముడు వున్నాడని ఆయనే ఈయన" జానకి అంది.

"జానకి, నీ మనస్సు నిజంగా గొప్పది. నీవు చేసిన త్యాగం మరుపురానిది...."

ఇంకా ఏదో అనాలని ప్రయత్నించాను. కాని గొంతులో దుఃఖం అడ్డుపడటంతో మాట్లాడలేకపోయాను

"ఇది నేను త్యాగం అనుకోలేదు వాసు. ధర్మంగా, బాధ్యతగా భావించాను."

నీ గొప్పతనం నీకేం తెలుస్తుంది జానకీ ! నాలాంటి వారికి తెలియాలిగాని అనుకున్నాను మనసులో.

కాఫీ టిఫిను పూర్తయింది.

చెమ్మగిల్లిన కళ్ళను కర్చీఫ్‌తొ తుడుచుకుంటూ జానకిదగ్గర శలవు తీసుకొని స్టేషనుకు దారితీసాను. ఎందుకో నామనసిప్పుడుహాయిగా వుంది.

❋

